


## ప్రభుత్వ ఆశయసాధన దిశగా విధులు నిర్వహించాలి



**వింజమూరు,జులై4(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆశయ సాధన దిశగా ఉద్యోగులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాకలికొండ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్టిఫికేట్లు జారీ గురించి వాలంటీర్లతో మాట్లాడారు. సర్టిఫికేట్లు జారీకి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకొనకపోవడంపై పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్‌చేసి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక తహసిల్దార్, ఎంపిడి సక్రమంగా ప్రణాళికను తయారు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్టిఫికేట్లు ఎవరికైనా అందలేదని ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాకలికొండలో జరిగిన జగనన్న సురక్ష పర్యవేక్షణ లోపం స్పష్టంగా కన్పిస్తోందని ఉదయగిరి ప్రత్యేకాధికారి , డ్వామా పిడికి తెలిపారు. సర్టిఫికేట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి వెంకట్రావ్‌ను ఆదేశించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఉప్పురెట్ల సుబ్బరత్నమ్మ, ఎంపిటిసి సభ్యులు డేగా వంశీ లు పంచాయతీ లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ రాజేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో మీ సమస్యలు పరిష్కారం

**జలదంకి, జూలై4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగ చేపట్టిన జగనన్న సురక్ష పదకంలో ఇంటింటి సర్వేతో మొదలు ప్రస్తుత క్యాంపులో మీసమస్యలు పూర్తిగా పరిష్కారమౌతాయని కావలి ఆర్.డి.ఒ సీనానాయక్ పేర్కొన్నారు. మంగళవారం జలదంకి మండలం జలదంకి బిట్1, గట్టుపల్లి సచివాలయాల పరిధిలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈక్యాంపులలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈవారం రోజులు అదికారగణంతో పాటు వాలంటీర్లు ప్రతి గడపకువెళ్ళి సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు.దానికి సంబందించి ఇప్పటికే అవసరమైన దృవీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు.సర్వేనాడు ఎవరైన ఏదైనా కారణంచేత డోర్‌లాక్ పడివుంటే అటువంటి కుటుంబాలవారు.నేరుగ క్యాంపువద్దకు వచ్చి సమస్యయలను చెప్పుకుంటే రిజిస్టర్ చేయడంతోపాటు అయా దృవీకరణ పత్రాలు అందజేస్తామని వివరించారు.అర్హతవుండి సంక్షేమపదకాలు అందని కుటుంబాలను గుర్తించి తప్పులను సరిచేసి వారికి కూడా ప్రభుత్వ ఫలాలను అందజేయడం జరుగుతుందన్నారు.

ఇంకను ఆయా సచివాలయాల పరిధిలో కొన్ని సమస్యలు నెలకొని వుండడం తమదృష్టికి వచ్చాయని వీటిపై సబ్బంది దృష్టి మరల్చి పనిచేయాలన్నారు.అందుకే తరచూ సచివాలయాల సందర్శన చేస్తామని కావున స్టాఫు మరింత భాద్యత కనపరచి పనిచేయాల్సి వుందన్నారు. రెవెన్యూపరమైన అంశాలు అనేకం వున్నట్లు తెలుస్తుందని వెంటనే రెవెన్యూ అదికారులు స్పందించి ఇక్కడి ఇక్కడే గ్రామస్తాయిలోనే పరిష్కరించాలని సూసించారు. అంతేకాకుండా ఆయా హేబిటేషన్ల పరిదిలోని గిరిజన కాలనీలలో కరంటు పరమైన సమస్యలు వున్నాయని ఇపుడే తమదృష్టికి వచ్చిందని వెంటనే చింతలపాళెం గిరిజన కాలనీలో వ్రేలాడుతున్న కరంటు తీగలను సరిచేయాలని ఆడిపార్టుమెంటును కోరారు.ఈవిదంగ ప్రతి గడపను జల్లెడపట్టి సమస్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరం పాటుపడాలని అన్నారు.అనంతరం పలు దృవీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు.ఈకార్యక్రమాలలో సర్పంచ్‌లు చలంచర్ల అనూరాధ, కాకాని ప్రశాంతి,ఎం.పి.టి.సి సభ్యులు కుట్టుబోయిన మధవరావు,వరకుమారి,వై.సి.పి మండల కన్వీనర్ చేవూరి జనార్ధనరెడ్డి,సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,తహసిల్‌దార్ పద్మావతి, ఎం.పి.డి.ఒ శ్రీధర్,డి.డి భరత్,పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా పంచాయతీల వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత మృతి



**నెల్లూరు క్రైమ్, జూలై 4, ప్రభాతవార్త** నగరంలోని మన్సూర్ నగర్‌లో నివాసం ఉంటున్న షేక్ షబానా (35) ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం.. షేక్ షబానాకు 16 సంవత్సరాల క్రితం మన్సూర్ నగర్‌కు చెందిన సత్తార్ అహ్మద్‌కి ఇచ్చి వివాహం చేసినట్లు ఆ సమయంలో సత్తార్ అహ్మద్ బంగారు పని చేస్తున్నట్లుగా, గత కొంత కాలంగా సత్తార్ అహ్మద్ ఏ పని చేయక ఖాళీగా తిరుగుతూ షబానాను మానసికంగా వేదింపులకు గురి చేస్తున్నట్లుగా మృతురాలు తండ్రి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ కూతురు మృతికి తమ అల్లుడే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని శవపంచనామ కోసం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేసినట్లుగా చిన్న బజార్ పోలీసు స్టేషన్ ఎస్సై సైదులు తెలిపారు.

## లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన నగర టీడీపీ నేతలు



**నెల్లూరు జూలై 4, ప్రభాతవార్త-వైద్యం:** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నగరంలోని అనిల్ గార్డెన్స్ నుండి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల నేతృత్వంలో బాణాసంచా పేల్పులతో మొదలై మేళతాళాలతో మంగళవారం 4గంటల సాయంత్రం బయలుదేరి నగరంలోని కేవీఆర్ పెట్రోల్ బంకు, ఆర్టీసీ, మద్రాసు బస్టాండు మీదుగా విఆర్సీ కూడలికి చేరుకుంది. అక్కడ నుండి మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో రోబోటిక్స్, 100మందితో వేదపండితులు, కేరళ బ్యాండ్, మంగవాయిద్యాలతో స్వాగతం పలుకుతామన్నారు. చరిత్రలో కనివినీ ఎరుగని విధంగా హైదరాబాద్ బ్యాండ్, బాంబే భారాత్, నాశిక్ బ్యాండ్, తమిళనాడు బ్యాండ్, కర్ణాటక కొమ్ములాట, సేలం బ్యాండ్, తెలంగాణ కొమ్ముకోయలు, తెలంగాణ మహిళా పలకలు, బోనాల కోలాటాలు, డీజేలతో ఇప్పటి వరకు ఎవరూ ఊహించని రీతిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు కనివినీ ఎరుగని విధంగా 60 అడుగుల భారీ గజమాలలతో క్రేన్‌లతో లోకేష్‌కు వేశారు. నగర నియోజకవర్గంలో లోకేష్‌కు అడుగడుగునా నీరాజనాలు పలికారు.

భారీ ఎత్తున పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రోచ్చారణతో లోకేష్‌కు నగర నియోజకవర్గ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు, పాశం సునీల్‌కుమార్, సాబిర్‌ఖాన్, కువ్వారపు బాలాజీ తదితరులు ఘన స్వాగతం పలికారు. పసుపుజెండాలు, ఫ్లెక్సీలతో, నగరమంతా పసుపుమయం అయిపోయింది. సాయంత్రం 6గంటల నుండి నగరం ట్రాఫిక్‌జామ్‌తో రాత్రి 10 గంటల వరకు స్థంభించిపోయింది. విఆర్సీ కూడలి నుండి గాంధీబొమ్మ, కనకమహల్ సెంటర్లో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్యర్యంలో స్వర్ణకారుల సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా తాము అధికారంలోకి వస్తానే జీవో నంబరు 272ను సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు బస్టాండు, పప్పులవీధి మీదుగా శెట్టిగుంటరోడ్డు, పాత చెక్‌పోస్టు మీదుగా వెంకటేశ్వరపురంలో ఉన్న పాలిటెక్నిక్ దగ్గరకు పాదయాత్ర రాత్రి 11 గంటలకు కోవూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది.

## బీద రవిచంద్రను పరామర్శించిన లోకేష్



**నెల్లూరు జూలై 4, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పరామర్శించారు. యువగళం పాదయాత్ర జిల్లాకు ప్రవేశించిన రోజు కాలికి గాయం కావడంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రవిచంద్రను ఆయన మాగుంటలేఅవుట్‌లో ఉన్న రవిచంద్ర నివాసానికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



**తోటపల్లి గూడూరు, జూలై 4, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకోసమే అనేక సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందని వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నరుకూరు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలను జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్‌తో కలిసి మంత్రి ప్రారంభించి లబ్దిదారులకు రేషన్ కార్డులు, ఆదాయ, కుల, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా కూడా అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని చెప్పారు. పేదల ఇంటి ముందుకే సంక్షేమ పాలన తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంటి వద్దకే పింఛన్, రేషన్ బియ్యం అందిస్తున్నామని, ఏ రాష్ట్రంలో లేని విధంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి ఏం కావాలో తెలుసుకుని ఏ ఒక్క పేదవాడు కూడా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు ముందుగా వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికేట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకొని, సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడప వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించే 15 వేల జగనన్న సురక్ష శిబిరాల్లో 2.65 లక్షల మంది వాలంటీర్లు, 1.50 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు, 3 వేల మంది మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గం చూపుతారన్నారు. గతంలో అధికారులు చుట్టు ప్రజలు తిరిగే వారని, ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చిందన్నారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు మాత్రం సొంత గ్రామాల్లో ఉంటున్నారని, కానీ వారి పిల్లల ఉద్యోగాల వలన తల్లిదండ్రులకు ఎటువంటి సంక్షమ్ర పథకాలు అందడం లేదని, అలాంటి కుటుంబాలను కూడా గుర్తించి కార్డులను విభజించి వారికి కూడా సంక్షేమ పథకాలను అందించేలా ఈ సురక్ష కార్యక్రమంలో శ్రీకారం చుట్టామన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరాల్లో అర్హులందరికి సర్టిఫికేట్లు మంజూరు చేసి సాంకేతిక సమస్యలు పరిష్కరించి వారికి ఆగష్టు నుంచి సంక్షమ్ర పథకాలను అందించనున్నట్లు మంత్రి చెప్పారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. అనంతరం లబ్దిదారులకు వివిధ రకాల సర్టిఫికేట్లను అందించారు.ఈ కార్యక్రమంలో గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, ఆకుల మధు, తలమంచి సురేంద్రబాబు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి



**నెల్లూరు క్రైమ్, జూలై 4, ప్రభాతవార్త** మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మన్యం వీరుడి 126వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం వద్ద మన్యం వీరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోన్నతమైన శక్తి అని, సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టమని పేర్కొన్నారు. సాయుధ పోరాటం ద్వారానే బ్రిటీష్ పాలకుడి నుంచి విముక్తి కొరకు స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి అదే బాటలో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేక, ప్రజల హక్కుల కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణత్యాగానికి సిద్ధపడిన ధీరుడు అల్లూరి అని, బ్రిటీష్ ప్రభుత్వంపై యుద్ధం చేయుటకు ప్రజలను ఒక్క తాటిపై నిలిచి, వారిని విప్లవ వీరులుగా తీర్చిదిద్దిన విప్లవ కారుడు అల్లూరి అని గుర్తు చేశారు. బహుముఖ ప్రజ్ఞాశీలి, సంస్కృతం, జ్యోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో అధిక ప్రవీణ్యం గల వ్యక్తి అని అన్నారు. బ్రిటీష్ వారి గెండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం జరిపి రెండు సంవత్సరాలు వారికి కునుకు లేకుండా చేసిన గొప్ప వ్యక్తి మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మన్యం వీరుడికి 2నిమిషాలు మౌనం పాటించి మనస్సు మాంజిలర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవత్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో పనులను వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై4, ప్రభాతవార్త** జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని నిర్మాణ పనుల్లో వారిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, మెప్మా, నగర పాలక సంస్థ అధికారులతో కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. జగనన్న కాలనీలో లేఅవుట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించేందుకు అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని కమీషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకం ద్వారా రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంలో పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేసి గృహాలను లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. అదే విధంగా స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తామని కమీషనర్ వెల్లడించారు. అలాగే విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఈఈలు, డీఈలు, ఏఈలు, మెప్మా విభాగం అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం ఎమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన





**సీతారామపురం జులై 4 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని జగనన్న సురక్ష,జగనన్నకు చెబుదాం,నాడు నేడు పనులు, అంగన్‌వాడీ సెంటర్‌ల తనిఖీ ,అనంతరం పలుచోట్లలో తనీఖిలలో భాగంగా జిల్లా కలెక్టర్ హరినారాయణ మండలం మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా బాలాయపల్లి పంచాయితీలో వైసిపి ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి జగనన్న సురక్ష దృవీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులైన ప్రజలందరికి అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు తమ సమస్యలను జగనన్న సురక్ష,జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా తెలియజేయాలని అన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం బసినేనిపల్లి సచివాలయంను తనీఖీ చేసి రికార్డులు పరిశీలించారు.సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి అందులో వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారం వైపు పనిచేయాలని అన్నారు.బసినేనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు పరిశీలించి నాడు-నేడు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల పిల్లలకు రాగిజావ,గుడ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించారు.అనంతరం సంజీవిరెడ్డి నగర్‌లో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల గ్రోత్ చార్టులను పరిశీలించారు.బరువు,ఎత్తు, సక్రమంగా పెరగని పిల్లులు ఉంటే వారిని పిల్లల డాక్టర్‌కు చూపించాలని అన్నారు.ప్రతి నెల 10 వ తేది లోగా పిల్లల పెరుగుదల నమోదు చేయాలని అన్నారు. గ్రామంలో కొంతమంది స్వయం శక్తి సంఘాల మహిళలు రుణాలు తమకు కాకుండా పురుషులకు ఇస్తున్నారని దానికి సిసి సహకరిస్తున్నారని కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనీ కలక్టర్ విద్యాదరి, ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, డిఇఒ గంగాభవానీ, డ్వామా పీడి వెంకట్రావ్, జడ్‌పి కో ఆప్షన్ మెంబర్ తాజుద్దీన్,మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, డిప్యూటి తహసిల్దారు సాజియా బేగం, మండలస్దాయి అధికారులు,ప్రజాప్రతినిదులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టర్ సుడిగాలి పర్యటన

**ఉదయగిరి జులై 4 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలలో కలెక్టర్ హరినారాయణ విస్తృత పర్యటన నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా నేలటూరు సచివాలయం ఉదయగిరి సమాజిక ఆరోగ్యకేంద్రం, గంగిరెడ్డిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. సచివాలయంలోని సిబ్బందికి సూచనలు చేస్తు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు వారికి చెంద వలసిన సర్టిఫికేట్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఆరోగ్యకేంద్రాలలో వ్యాధిగ్రస్తులతో మాట్లాడుతు వారికి అందుతున్న సదుపాయాలను వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యశాఖ సిబ్బందికి సూచనలు చేస్తు మందులు పంపిణిలో వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఇబ్బంది కరపరిస్థితులలో వెంటనే పై అధికారులను సంప్రదించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట ఉదయగిరి రెవిన్యూ పంచాయితీ, వైద్య,హౌసింగ్,అధికారులు తదితరులున్నారు.

## వినూత్న పథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డి



**పాటూరు(కోవూరు), జూలై 4 ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలను సృష్టిస్తూ ప్రజల హృదయాల్లో కొలువైనారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. పాదయాత్రలో చెప్పిన విధంగా అన్ని హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రజల ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పింఛన్ పొందాలన్నా నెలల తరబడి ఆగాల్సి వచ్చేదని అది కూడా జన్మభూమి కమిటీ చేయి తడిపితేనే వచ్చేదన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే పార్టీలకతీతంగా పింఛన్‌లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం సందర్భంగా ప్రజల్లో వచ్చిన స్పందనను చూసి జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా సర్టిఫికేట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటి ముంగిటకే అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీమరి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, షేక్ జుబేర్, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## పోరాటాల ఫలితం-శ్రామిక్‌నగర్‌లో సిసిరోడ్ల ఏర్పాటుకు చర్యలు



**నెల్లూరు,జులై4 ప్రభాతవార్త-విద్య:** గత నెల రోజులుగా తమ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా చేపట్టిన పోరాటాల ఫలితంగా నేడు శివారుప్రాంతమైన శ్రామిక్‌నగర్‌లో సిసి రోడ్లను నిర్మిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవటం జరిగిందని, ఇది ప్రజా విజయవమని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు.స్ధానికుల కోరిక మేరకు తాము నెలరోజుల ముందు ఈ ప్రాంతాన్ని పర్యటించి సస్యలను తెలుసుకోవటం జరిగిందన్నారు. వీటి స్దానకోసం 30రోజులగా దశలవారీగా పోరాటాలు చేసి స్ధానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన కార్పోరేషన్ అధికారులు నేడు శ్రామిక్ నగర్‌లో పర్యటించి సిసి రోడ్ల నిర్మాణానికి ఎస్టిమేషన్లు వేయటం శుభపరిణామమన్నారు. సుమారు రూ.55లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాకు వచ్చారని, నగదు కొరత కారణంగా ప్రస్తుతం రెండు ప్రధానరోడ్ల పనులను వెంటనే ప్రారంబిస్తామని, మిగిలిన సదుపాయాల కల్పనను దశలవారీగా పూర్తిచేస్దామని అధికారులు హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. మౌళిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రామిక్‌నగర్ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ కర్యకర్తలు స్ధానిక సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజలకు దగ్గర అవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో సిసి రోడ్ల ఏర్పాటుతోపాటూ మంచినీటి సమస్యలకూడా తీవ్రంగా ఉందని, అధికారులు ఈ సమస్యపై కూడా దృషిసారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నాయకులు శ్రీను, హేమచంద్ర యాదవ్, ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయసాధనకను యువత కృషిచేయాలి



**నెల్లూ్లరు,జులై4 ప్రభాతవార్త-విద్య:** మహనీయుల ఆశయసాదనకోసం యువత కృషిచేయ్యాలని జనసేన జిల్లా అద్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్ధానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు, వంగవీటి మెహన్‌రంగా ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగ నిరతి, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శమన్నారు. బ్రీటిషు ప్రభుత్వం ప్రజలను పెడుతున్న భాదలను చూసి చలించి పోయిన సీతారామరాజు 27 సంవత్సరాల వయస్సులో తిరుగుబాటు చేసి ప్రాణత్యాగానికి పూనుకున్నారన్నారు. బ్రిటీష్ అధికారుల గుండెల్లో గుబులు పుట్టించిన దీరుడు అని కొనియాడారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు మహనీయులకు నేడు నివాళులు అర్పించుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్యుల అభ్యుతనికి కోనిజేటి చేసిన సేవలు మరువలేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆర్ధికమంత్రిగా , తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా ఆయన ఎనలేని కృషిచేశారన్నారు. నమ్మిన వారి కోసం కడదాక పోరాడిన మరో మంచి నాయకులు వంగవీటి రంగా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఐపై సెంట్రీ కానిస్టేబుల్ దాడి

**నెల్లూరు క్రైమ్, జూలై 4, ప్రభాతవార్త :** నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం అర్ధరాత్రి ఆర్ఎస్ఐ కేఎస్ఎన్ మూర్తిపై అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సెంట్రీ కానిస్టేబుల్ రమేష్ దాడి చేయడంతో ఫిర్యాదు అందుకున్న చిన్న బజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలో గస్తీ నిర్వహిస్తున్న వారిని తనిఖీ చేసే సమయంలో కోర్టు ప్రాంగణంలో విధులు నిర్వర్తిస్తున్న సెంట్రీ కానిస్టేబుల్ రమేష్ నిద్రపోతున్నట్లు తెలిసి అతనిని అతని అధికారి ఆర్ఎస్ఐ మూర్తి విధులు నిర్వహిస్తున్న సమయంలో మీరు ఎలా నిద్రపోతారు ఇక్కడ తుపాకులు ఉన్నాయి వాటి భద్రత ఎవరు చూస్తారు అని అడుగగా అందుకు కోపగించిన సెంట్రీ కానిస్టేబుల్ రమేష్ పక్కనే ఉన్న కర్రతో ఆర్ఎస్ఐ మూర్తిపై దాడి చేయడంతో ఎడమచేతికి గాయం అయినట్లు తనపై అధికారులకు సమాచారం ఇవ్వగా వారి ఆదేశాల మేరకు చిన్న బజారు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా బొల్లినేని జన్మదిన వేడుకలు



**వింజమూరు, జులై4ప్రభాతవార్త:** వింజమూరులోని పాతబస్టాండు సెంటర్‌లో మంగళవారం మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావ్ 60వ జన్మదిన వేడుకలను తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో పాతబస్టాండు సెంటర్ వద్ద తెలుగుదేశంపార్టీ జెండా సముదాయంలో కేక్‌ను కట్‌చేసి జనసందోహం నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈసంద ర్భంగా గొంగటి రఘునాధరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంచి కి మారుపేరుగా నిలిచిన బొల్లినేని వెంకటరామారావ్ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, తెలుగుయువత మాజీ అధ్యక్షుడు గణపం సుదర్శన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఖాజావలి, టిడిపి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, ఐటిడిపి కోఆర్డినేటర్ ఆరికొండ శ్రీనివాసులు, వాణిజ్య విభాగపు ప్రతినిధులు చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్‌లు కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసు, పాములపాటి మాల్యాద్రి, మాజీ పట్టణ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులునాయుడు, అబ్దుల్‌నబి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే ప్రథమం
## ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉన్నాం



**వలేటివారిపాలెం జూలై 4, ప్రభాతవార్త:** రాష్ట్రప్రజలకు సంక్షేమ,సేవాకార్యక్రమాలు అమలు చేయడంలో దేశచరిత్రలోనే ముఖ్యమంత్రి జగనన్న ప్రప్రథమంగా నిలిచారని కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి అన్నారు.ప్రజల కష్టసుఖాలుతోపాటు వారి దైనిందిన అవసరాలపై అవగాహనతో సుపరిపాలన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందు నిమిత్తం రకరకాల సంక్షేమ పథకాలతో వేలకోట్లు రూపాయలను వివిధ పథకాల నిమిత్తం నేరుగా లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుండడమే నిదర్శనమన్నారు.ఇందులో కుల,మత ,వర్గ,రాజకీయ,దళారీ వ్యవస్దలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రజలు జగనన్నకు రుణపడి ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు.మంగళవారం మండలంలోని బడేవారిపాలెం,అత్తంటివారిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేపద్యంలో తాజాగా ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు.11 రకాల ధృవపత్రాలును పారదర్శకంగా నిర్ణీత కాలపరిమితిలో ఉచితంగా అందచేయడానికి అధికారులను సచివాలయాలవద్దకే పంపినట్లు తెలిపారు.ఈ పత్రాలు మంజూరులో గతంలో ఎదురైన ఇబ్బందులు దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.బడేవారిపాలెంలో 248, అత్తంటివారిపాలెంలో 246మందికి ధృవపత్రాలను అందచేశారు.విద్యవైద్యరంగాలకు ఆయన పెద్దపీట వేసినట్లు తెలిపారు.ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలు ప్రభుత్వ పథకాలను గడపగడపకు అందించడంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేస్తున్న కృషిని ప్రజలెన్నటికి మరువలేరని అన్నారు.తహసిల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో రఫీక్ అహ్మద్‌లు జగనన్న సురక్ష పథకం తీరుతెన్నులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు కోటేశ్వరమ్మ, కొల్లూరి లక్ష్మమ్మ, వైసీపీ నేతలు నలమోతు చంద్రమౌళి, ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు,పరిటాల వీరాస్వామి,కట్టా హనుమంతరావు, డీలరు లక్ష్మినరసింహం,ఎల్లయిసీ మాల్యాద్రి,కంచర్ల బాలాజి, కొల్లూరి గోవిందయ్య,కంచర్ల కోటయ్య,కొల్లూరి నరసయ్య, మద్దాళి రామారావు,బొమ్మల మాలకొండయ్య,వేణు, అమ్మపాలెం సర్పంచ్ ఓబులు కొండయ్యతోపాటు ఈవోఆర్డీ,కార్యదర్శి మాధవి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు,గృహసారధులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోండి

**కలువాయి జూలై 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి పేర్కున్నారు.మండలంలోని దాచూరు చిన్నగోపవరం గ్రామాలలో తహసిల్దారు జి.స్వర్ణ డిప్యూటి తహసిల్దారు డి .మంజుల ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధిగా అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల ప్రజలకోసం మంచి జరగాలని తపనతోనిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగనన్నకు చెబుదాం,జగనన్న సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఈకార్యక్రమంలో ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలను అందిస్తున్నారని ప్రజలు వాటిని సద్వినియోం చేసుకోవాలని అన్నారు. జూన్ 24 వ తేది నుండి 11 రకాల సేవలను రిజిష్టర్ చేసుకోమని వాలింటరీల ద్వారా తెలపడం జరిగిందని తహసిల్దారు స్వర్ణ తెలిపారు. దాచూరులో కుల దృవీకరణ పత్రం కొరకు 215, ఆదాయ దృవీకరణ పత్రం కొరకు 214, జనన దృవీకరణ పత్రం కోసం 14 ,మరణ దృవీకరణ పత్ర ం కోసం రెండు,ఆదార్‌కి మొబైల్ లింకుకోసం 60 అప్లికేషన్లు తమ దృష్టికి వచ్చాయని దరఖాస్తు పరిశీలించి లబ్దిదారులకు మంజూరు చేయడం జరిందని అన్నారు. అదే విధంగా కెసి గోపవరంలో 321 అప్లికేషన్‌లు ద్వారా లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని డిప్యూటి తహసిల్దారు మంజూలా తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణ, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, కెసి గోపవరం సర్పంచ్ జి ఓబులమ్మ,ఉపసర్పంచ్ బొయిళ్ల వెంకటరత్నారెడ్డి,చింతలాత్మకూరు సర్పంచ్ ఏలూరు ప్రభావతి తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీ తెలిపారు.5 సచివాలయం పరిధిలో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ,యానాదిరెడ్డి,బిట్రగుంట ప్రమీలమ్మ ఆద్వర్యంలో ప్రజలకు సర్టిఫికేట్లు అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో అవసరమైన సర్టిఫికేట్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. 11 రకాల సర్టిఫికేట్లు ఈకార్యక్రమం ద్వారా ప్రజలకు అందచేయడం గొప్ప విషయమని అన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తు ఇటువంటి కార్యక్రమాలు అమలు చేస్తుంటారని ఆయన కోవలోనే మన కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆమె ప్రశంసించారు.అనంతరం ప్రజలకు సర్టికేట్లు అందజేశారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు సుధీర్‌బాబు,జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక,సెక్రటరీ కృపాకరం, సచివాలయం సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## ఘనంగా తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి జన్మదిన వేడుకలు



**వలేటివారిపాలెం జూలై 4, ప్రభాతవార్త:** మండలంలోని బడేవారిపాలెంలో కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, బందుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు ఆలింగనం చేస్తూ మరెన్నో జన్మదినవేడుకలును జరుపుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు అందచేశారు. మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం,యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, కార్యదర్శి బెంజిమన్, సీనియర్ అడ్వకేట్స్ వలేటి శ్రీధర్‌నాయుడు, పెగడా శ్రీనివాస్, కండ్లగుంట ఆంజనేయులు,తెదేపా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ సెల్ ప్రతినిధి దార్ల సుబ్బారావు, రాయపాటి శ్రీనివాసరావు, బద్దిపూడి ఇసాక్, అత్యాల ఏసేబు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**కావలి, జులై 4 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సంయుక్త సేవా సంస్థ బాధ్యులు పిలుపునిచ్చారు. కావలి పట్టణం తుఫాన్‌నగర్ పాత మసీదు ఎదురుగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంస్థ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, యం.వి.యన్.ప్రసాదరావు, యం.అజిత్‌బాబులు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అనే నినాదంతో సంయుక్త సేవా సంస్థ ఇప్పటికి 1600 మొక్కలు పైగా నాటడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మసీదు ప్రాంతంలో మొక్కల్ని చిన్నారి విద్యార్థుల చేత నాటించి వారిలో అవగాహన పెంపొందించామన్నారు.ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు షేక్ మస్తాన్, సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలు పాల్గొన్నారు.

## విశ్వోదయ రూపశిల్పి డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి



**కావలి, జులై 4 ప్రభాతవార్త:** విశ్వోదయ విద్యాసంస్థల రూపశిల్పి డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి అని పలువురు తెలిపారు. జవహర్ భారతి అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని 'జవహర్ స్క్వేర్' వద్ద మంగళవారం డిఆర్ 94వ జయంతి వేడుకలు జరిగాయి. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మివినయ్‌కుమార్‌రెడ్డిలు డిఆర్ స్థూపానికి పుష్పగుచ్ఛాలు వుంచి నివాళులర్పించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి దొడ్ల లక్ష్మివినయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాలరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యానాయుడు, సీనియర్ అధ్యాపకులు, న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు, జెబిటిఎ కార్యదర్శి డాక్టర్ వెంకట్రావు, ట్రెజరర్ డాక్టర్ టి.విశాలక్షి, తదితరులు డిఆర్ సేవల్ని కొనియాడారు. ఆయన లక్షలాది మంది విద్యార్థులకు విద్యాదానం చేసిన విద్యాదాత అని కొనియాడారు. అనంతరం ఈ కళాశాల ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో డిఆర్ విగ్రహానికి దొడ్ల లక్ష్మిపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొల్లినేని రామారావు జన్మదిన వేడుకలు



**కొండాపురం, జులై 4 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కొండాపురం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ ఆధ్వర్యంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ ఈ నెల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మండలంలో సుమారు నాలుగు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో మండల నలుమూలల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పాదయాత్రకు సంబంధించి నాయకులకు కొన్ని కార్యక్రమాలు అప్పజెప్పామని ప్రతి నాయకుడు వారికి కేటాయించిన పనులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గాద్దె రామకృష్ణ, మందపల్లి మాధవరావు, పోలినేని చంద్రబాబు, రమేష్, తిమోతి, చాగంటి కృష్ణ, వెంకటాద్రి, వెంకటేశ్వర్లు, కుంకు మోహన్‌రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం



**కొండాపురం, జులై 4 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఎంపిపి బొడ్డు అనురాధ తెలిపారు. మంగళవారం మండలంలోని గుడవళ్ళూరు, చింతలదేవి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు గుడవళ్ళూరులో తహశీల్దార్ హుస్సేన్, చింతలదేవిలో ఎంపిడివో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అర్హులై వుండి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు ఈ కార్యక్రమం ద్వారా అందుకోవచ్చునని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు దృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పులూరు, గొట్టిగుండాలపాలెం సర్పంచ్‌లు కొండలరావు, మాల్యాద్రి, ఎంపిటిసిలు మేకల కొండలరావు, పెద్ద అంకయ్య, యం.యు.రవికుమార్, జిలాని, మాజీ సొసైటీ అధ్యక్షులు నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు పృధ్వి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో రంగా జయంతి వేడుకలు



**కావలి, జులై 4 ప్రభాతవార్త:** కావలి పట్టణం రైల్వే రోడ్డులోని కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో మంగళవారం వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు యువనేత దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, కాపు నేతలు అళహరి కొండయ్య, మండలి వెంకట కృష్ణారావు, స్వర్ణాంధ్ర మహేష్, అళహరి సుధాకర్, సమ్మన వెంకట సుబ్బయ్య, కాసా చక్రి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చినపుల్లయ్య, నున్నా మురళి, తదితరులు పాల్గొన్నారు.వంగవీటి మోహన్‌రంగా చేసిన సేవలు కొనియాడారు.

## బొల్లినేని జన్మదిన వేడుకలు



**ఉదయగిరి జులై 4 ప్రభాతవార్త** ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు 62వ జన్మదినం పురస్కరించుకొని బారీ కేకును మండల కన్వీనర్ బయ్యన్న ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రియాజ్, ఓబుల్‌రెడ్డి, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నల్లపోగు నరసింహులు, శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**ఇందుకూరుపేట, జూలై 4, ప్రభాతవార్త** మండలంలోని కుడితిపాలెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి అధికారులు వైసీపీ నేత మావులూరు శ్రీనివాసులరెడ్డితో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా స్తానిక సర్పంచ్ నాయుడు సురేష్ మాట్లాడుతూ కుడితిపాలెం గ్రామస్తులు ఎన్నో సంవత్సరాల కల నెరవేరిపోతుందని, దీని ద్వారా 3000 ఎకరాల పైచిలుకు ఆక్వా రంగం కరెంటులో ఓల్టేజి సమస్య లేకుండా మెరుగుపతుందన్నారు. స్థానిక కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి, వైసీపీ నేత మావులూరు శ్రీనివాసులురెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ జై కృష్ణారెడ్డి, ఏడీ సునీల్, కొల్లపూడి శ్రీనివాసులు, మెట్ట వెంకటరామిరెడ్డి, ఎస్కే సుబ్జాన్, మత్స్యకార సొసైటీ చైర్మన్ సిగనం రవి, ఎల్లం వెంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**ఇందుకూరుపేట, జూలై 4, ప్రభాతవార్త** జూలై 10,11వ తేదీల్లో కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇందుకూరుపేట అంగన్‌వాడీ సెక్టార్ లీడర్ స్వర్గమ్మ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ఫర్స్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలలో భాగంగా తెలంగాణ కన్నా అదనంగా 1000 రూపాయలు అదనంగా వేతనం ఇస్తానని చెప్పినటువంటి హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూలై 10,11 వ తేదీల్లో నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే 36 గంటలు నిరసన కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్ఫర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట, ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు దయాసాగర్, వాసులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఓ వరం- మావులూరు శ్రీనివాసులురెడ్డి



**ఇందుకూరుపేట, జూలై 4, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను దృష్టిలో పెట్టుకుని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు వరంలాంటిదని ఇందుకూరుపేట మండల అధ్యక్షులు కోఆపరేటీవ్ బ్యాంకు చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగపట్నం, కుడితిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఆదాయ, కుల, జనన, మరణ, వివాహ కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా కూడా అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. పేదల ఇంటి ముందుకే సంక్షేమ పాలన తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికేం కావాలో తెలుసుకుని ఏ ఒక్క పేదవాడు కూడా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ, సర్పంచ్‌లు నిరంజన్, నాయుడు సురేష్; ఉడతా వెంకటశేషయ్య, పంబాల జనార్దన్‌రెడ్డి, మహిధర్‌రెడ్డి, ఫణినాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగా జయంతి వేడుకలు



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** కోవూరు మైథిలి సెంటర్‌లో కాపు నేత పి. మారుతీ తన్మయ్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడుతూ 1980వ దశకంలో బడుగు బలహీన వర్గాల గుండె చప్పుడు రంగాయే అన్నారు. ఆయన మృతిచెంది 30 సంవత్సరాలు దాటినా కూడా నేటికీ ఆయన పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. నేటి నాయకుల్లో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవగల నాయకుడు పవన్‌కళ్యాణ్‌యే అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషోర్, గాదిరాజు అశోక్‌కుమార్, జయరామ్, పెద్ద సంఖ్యలో కాపునేతలు ఉన్నారు.

## జగనన్న సురక్షకు భారీ స్పందన

**బిట్రగుంట, జులై 4 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం అల్లిమడుగు, ముంగమూరు గ్రామ సచివాలయాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గతంలో ఇంటింటి సర్వేలు నిర్వహించిన వాలంటీర్లు వారికి అవసరమైన దృవీకరణ పత్రాలు ఎలాంటి రుసుము లేకుండా అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం సచివాలయలలో పకడ్బందీగా నిర్వహించి లబ్దిదారులకు అవసరమైన దృవపత్రాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి 125వ జయంతి వేడుకలు



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మం గళవారం దివంగత అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ టి. పార్వతి మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఆ యన పోషించిన పాత్ర ఎనలేనిదన్నారు. మ న్యం ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముజీబ్, జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్, హుమయూన్ , విజయ్, వంశీ, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## బీరంగుంట సచివాలయంలో జగనన్న సురక్ష

**అల్లూరు, జులై 4 ప్రభాతవార్త** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అల్లూరు మండలంలోని బీరంగుంట సచివాలయం వద్ద మంగళవారం కావలి డిఎల్‌డివో కనకదుర్గాభవాని, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖలు నిర్వహించారు. సచివాలయ పరిధిలోని సర్టిఫికేట్ల కోసం నమోదు చేసుకున్న వారికి అన్ని అర్హతలు పరిశీలించి సర్టిఫికేట్లు అందజేశారు అలాగే అల్లూరు 2 సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ ఫణికుమార్ పాల్గొని అర్హతలు వున్న వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బీరంగుంట సర్పంచ్ మడపర్తి కవిత, నార్తుఆమలూరు సర్పంచ్ కరీముల్లా షాఖాదర్, జెడ్పీటీసీ సభ్యులు వేణమ్మ, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, పవన్‌కుమార్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, సచివాలయ సిబ్బంది పెనుకొండయ్య, నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరు సీతారామరాజు జయంతి


**అల్లూరు, జులై 4 ప్రభాతవార్త** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అల్లూరు సీతారామరాజు 126వ జయంతిని మంగళవారం ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, మండల స్పెషలాఫీసర్ మృదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీతారామరాజు జీవితచరిత్రను వివరించారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై నిమగ్నమైన మాలేపాటి



**కావలి, జులై 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం మహాపాదయాత్ర ఈ నెల 7వ తేది కావలి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుండటంతో తగిన ఏర్పాట్ల పరిశీలనపై మంగళవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కసరత్తు ప్రారంభించారు. కావలి రూరల్ మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద నారా లోకేష్ బస చేసేందుకు స్థల పరిశీలన చేశారు. అక్కడే పైలాన్ ఏర్పాటుకు కూడా స్థలాన్ని మాలేపాటి పరిశీలించారు. తుమ్మలపెంట రోడ్డు, ఆముదాలదిన్నె సెంటర్ వద్ద పాదయాత్ర, బస చేసేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అంతేకాకుండా తుమ్మలపెంట గ్రామంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాట్లపై ఈ గ్రామంలోని గ్రౌండ్‌ను పరిశీలించారు. మాలేపాటి వెంట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. కావలి నియోజ కవర్గంలో కనివినీ ఎరుగని రీతిలో యువగళం పాదయాత్రని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన కోరారు.

## రక్తదాన ఉద్యమాలకు పునాది వేసిన మహనీయుడు డాక్టర్ డిఆర్



**కావలి, జులై 4 ప్రభాతవార్త** రక్తదాన ఉద్యమాలకు పునాది వేసిన మహనీయుడు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి అని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో మంగళవారం డాక్టర్ డిఆర్ 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. కావలిలో విశ్వోదయ విద్యాసంస్థల్ని స్థాపించి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాదానం చేసిన మహనీయుడు, విద్యాదాత దొడ్ల రామచంద్రారెడ్డి అని తెలిపారు. అంతేకాకుండా మానవతా విలువలను పెంపొందించారన్నారు. సేవా, సాంస్కృతిక రంగాలలో విద్యార్థుల్ని ప్రోత్సహించారన్నారు. ఆయన రెడ్‌క్రాస్ జీవితసభ్యత్వం తీసుకోవడంతో పాటు విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ శాఖల్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రముఖ రక్తదాత పెళ్ళకూరు గోపీకృష్ణకు జెబి కళాశాలలో ఉద్యోగం కల్పించి కావలి ప్రాంతంలో రక్తదాన ఉద్యమానికి పునాది వేసారని కొనియాడారు. ఎడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా పాలకమండలి సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, మరణానంతర సేవల విభాగం కన్వీనర్ పేరూరి కొండలరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలిలో సినీ హీరో రామ్‌చరణ్ అభిమానికి పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ ఘనస్వాగతం



**కావలి రూరల్, జులై 4 ప్రభాతవార్త** నెల్లూరు మైపాడు గేటు వద్ద నివసిస్తున్న షేక్ మూజామిల్(బాబు) తన అభిమాన సినీ హీరో రామ్‌చరణ్‌తేజ్‌ను కలిసేందుకు నెల్లూరు నుండి సైకిల్ యాత్ర చేపట్టారు. మంగళవారం మార్గమధ్యంలోని కావలికి ఈ సైకిల్ యాత్ర చేరింది. ఈ సందర్బంగా బాబుకు కావలి పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. బాబుని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మార్గమధ్యలో ఏదైనా అవసరమైతే మేమున్నామని కావలి పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ ధైర్యంఇచ్చి భరోసా కల్పించింది. పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ మణికంఠ, పవన్, బొబ్బా సాయి, వెంకట సుబ్బయ్య, సుధీర్, శరన్, మందా శ్రీను, చంటి రుషికేష్, ప్రవీణ్, మెగా ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## విద్యాప్రధాత, విద్యాజ్యోతి డాక్టర్ డిఆర్



**కావలి, జులై 4 ప్రభాతవార్త** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందున్న భావనతో డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కావలిలో విద్యాసంస్థను నెలకొల్పి లక్షలాది మంది విద్యార్థులకు విద్యనందించిన విద్యాదాత, విద్యాజ్యోతి అని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డిలు తెలిపారు. కావలి పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం డాక్టర్ డిఆర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు పలకలు, నోటుపుస్తకాలు, పెన్సిళ్ళు, రబ్బర్లు పంపిణీ చేశారు. డిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నైతిక విలువలకు, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ డిఆర్ అని కొనియాడారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యాప్రధాత, విద్యాజ్యోతి డాక్టర్ డిఆర్ అన్నారు. బాలకార్మికులుగా ఎవరు వుండకూడదని పిల్లలను బాగా చదివించాలని గిరిజనులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుహాసిని, వార్డు పోలీస్ పవిత్ర, టీచర్ శారద, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా బొల్లినేని జన్మదిన వేడుకలు



**కలిగిరి, జూలై4, ప్రభాతవార్త;** ఉదయగిరి మాజీ శాసన సభ్యులు, టిడిపి ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు జన్మదిన వేడుకలు కలిగిరి బొల్లినేని క్యాంపుకార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బొల్లినేని 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజ కవర్గం లోని8మండలాలనుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, బొల్లినేని అభిమానులు పెద్దఎత్తునపాల్గొని ప్లెక్సీలు ఏర్పాటు చేయగా వాణిజ్య విబాగానికి చెందిన అభిమానులు బారీస్తాయి కేకును ఏర్పాటు చేశా రు. మరికొందరు అబిమానులు బొల్లినేని చిత్రపటాన్ని రామారవుకు బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మరికొందరు గజమాలతో సత్కరించారు. అభిమానులు తమ అబిమాన నేతతో సెల్ఫీలు దిగుతూ శుబాకాంక్షలు తెలిపారు. బొల్లినేని మాత్రం నిడాంబరంగా తన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్న బొల్లినేని మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానాన్ని చూపుతున్న తెలుగుదేశం పార్టీ కుటుంభసభ్యులకు, అభిమానులకు జన్మజన్మాతం రుణపడి ఉంటానన్నారు. తన జన్మదిన్నాన్ని ఇంతపెద్దఎత్తున నిర్వహించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలుతెలుకుంటున్నానన్నారు. మీఅభిమానంతో తాను మరింతగా కష్టపడి ముందుకు పోతానని 24లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడమేకాకుండా ఉదయగిరికోటపై టిడిపి జండా తప్పక ఎగుర వేస్తామనే నమ్మకం మీరు తీసుకుచ్చారన్నారు. ఈనెల 10నుండి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు చేపట్టే యువగణం పాదయాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో 8మండలాల నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రదేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలతలతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రత్యేకమైన మెనూను కూడా విడుదల చేశారన్నారు. దాని ప్రకారమే ఏజెన్సీలు విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయుడు, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, విజయసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, తదితరులు ఉన్నారు.

## పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాం తాల్లో పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచి కృత్రిమ గర్భోత్పత్తిపై వారు దృష్టి సారించేలా తగు చర్యలు తీసుకోవాలని పశు సంవర్థక శాఖ అ సిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూ రు మండలం లేగుంటపాడు , వేగూరు పశు వైద్య శాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తని ఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడ తూ పాడి రైతులు పశు భీమా, వైఎస్సార్ చేయూ త, పశు కిసార్ క్రెడిట్ కార్డులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జులై 1వ తేది నుంచి జరుగుతున్న బ్రూ సెల్లోసిస్ టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. 4 నుంచి 8 సంవత్సరాల వయస్సు గల ఆడ దూడలకు ఈ టీకా ఒకసారి వేయించుకుంటే జీవితకాలం గర్భస్రావాలు జరగకుండా పశువులను కాపా డుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఆయన పశువైద్యశాలల్లో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ ప్రీతి, డాక్టర్ షబానా, తదితరులు ఉన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేయండి



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు యువగళం పాదయాత్ర విజయ వంతం చేయాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మహేష్ పిలుపు నిచ్చారు. 6వ తేది బుచ్చి బస్టాండ్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సాయింత్రం 5గంటలకు బహిరంగ సభ ప్రారంభంఅవుతుందని సభఅనంతరం ఆయనచెన్నూరు రోడ్డు, టిడిపి కార్యాలయం మీదుగారాజుపాళెం వెళతారని అ న్నారు. విద్యార్డులు ఈ సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రాజగోపాల్‌రెడ్డి పరిచయవేదిక సభకు తరలిరండి



**ఉదయగిరి జులై 4 ప్రభాతవార్త** ఉదయగిరిలో జులై 5 వ తేది జరగబోయే వైసిపి ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి పరిచయవేదికకుసంబంధించిన ఏర్పాట్లు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతు నియోజ కవర్గంలోని వైసిపి నాయకులే కాకుండా మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి,ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్,ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, అతిరధమహారధులు రాజగోపాల్‌రెడ్డి బారీ బహిరంగ సభకు వస్తున్నారని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ఉదయగిరి నలుమూల నుండి బుధవారం 3 గంటలకు ప్రారంభమయ్యే బారీ బహిరంగ సభకు వైసిపి నాయకులు,కార్యకర్తలుతరలివాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ఉదయగిరి వైసిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



**వరికుంటపాడు,జులై4,ప్రభాతవార్తః**జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న 11రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని తోటలచెరువుపల్లి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపును కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగితెలుసుకున్నారు.గ్రామంలో ఎక్కువశాతం వలసలు వెళ్ళివున్నారన్న విషయాన్ని కలెక్టర్ గుర్తించగ స్తానిక సర్పంచ్ పేర్నంపాటి పెదమౌలాలి వివరణ ఇస్తూ జీవనాదారంకోసం ఎక్కువమంది వలసలు వెళ్ళివున్నారన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం స్తానిక ప్రాదమికోన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ జరిగిన నాడు,నేడు పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు.తొలుత ఉదయం తహసిల్‌దార్ సయ్యద్ ఇక్బాల్ అద్వర్యంలో కార్యక్రమం ప్రారంబమవగ అదికారపార్టీలోని రెండు వర్గాలకు చెందిన ఎం.పి.పి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ,జట్.పి.టి.సి రావెళ్ళ నాగేంద్ర,సొసైటి అద్యక్షుడు కామేపల్లి వెంకటరత్నంలు పాల్గొని లబ్ధిదారులకు దృవీకరణ పత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పేర్నంపాటి పెదమౌలాలి,నాదెండ్ల రంగయ్య,జయంపు నారాయణమ్మ,ఎం.పి.టి.సి సభ్యురాలు పగడాల లక్ష్మమ్మ,స్తానిక వై.సి.పి నేతలు దాసరి ఎర్రవోబయ్య,పుల్లయ్యనాయుడు,పిడుగు బాలచంద్ర,పంచాయతీ కార్యదర్శులు గడ్డం సంపూర్ణ,సురేష్‌వివిదశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.


**దుత్తలూరు మండలంలో....**దుత్తలూరు మండలంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ విస్తృతంగ పర్యటించారు.తొలుత నందిపాడు కస్తూర్‌బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్దులకు అందిస్తున్న విద్యా,మౌళిక వసతులను పరిశీలించారు.అనంతరం బైరవరం గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష,సర్వీసు డెలివరి క్యాంపును సందర్శించి అదికారులకు చురకలంటించారు.అలాగే బ్రహ్మేశ్వరం ప్రాదమిక పాఠశాల ఆవరణలో ఫ్యామిలి ఫిజీషియన్ విదానంద్వార నిర్వహిస్తున్న వైద్యసేవలను పరిశీలించి స్తానికులతో మాట్లాడారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాదమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగ తనిఖీచేసి అక్కడ అందిస్తున్న వైద్యసేవలను గూర్చి ప్రశ్నించారు.ఆయనవెంట అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జట్.పి.టి.సి సభ్యురాలు లక్ష్మీకాంతమ్మ,ఎం.పి.డి.ఒ సాయిప్రసాద్,తహసిల్‌దార్ సోమ్లానాయక్,వైద్యాదికారులు వనజ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**నెల్లూరు క్రైమ్, జూలై 4, ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి నేతృ త్వంలో వేదయపాలెం పోలీసు స్టేషన్ సర్కి ల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ తన సిబ్బంది సబ్ ఇన్‌స్పెక్టర్ అంకమ్మ, శ్రీనివాసరావుతో కలిసి మం గళవారం సాయంత్రం స్థానిక అయ్యప్ప గుడి సెంట ర్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అధిక లోడ్‌తో పట్టణంలోకి ప్రవేశించే వాహనాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని ఆటో నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరలా ఇలాంటి సంఘటన పునరావృతం కాకూడదని హెచ్చరించారు. సరైన పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పత్రాలు లేకుండా వారు నడపటం, హెల్మెట్ లేకుండా వాహనాలను నడపటం నేరమని సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో పోలీసు స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలిగిరిలో సాయిబాబా గ్రామోత్సవం



కలిగిరి ,జూలై04, ప్రభాతవార్త;కలిగిరిలో గురుపౌర్ణమి వేడుకలు గత మూడురోజులుగా కన్నుల పండుగగా జరుగుతున్నారు.బాబా మందిర కమిటీ సబ్యులసమక్షంలో జరుగుతున్న ఈ వేడుకలు ప్రత్యేకపూజలు, పాలాబి క్షేకాలు, అన్నదాన కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.మంగళవారం పాలాభిక్షేకాల అనంతరం బాబా ఊరేగింపు నిర్వహించారు.మేళతాళాలతో, మంగళవాయివ్యాతలో సర్వాంగసుందరంగా అలంకరించబడిన బాబా కలిగిరి పురవీదుల్లో ఊరేగిపుకు బయలు దేరగా బాబాబక్తుల కోలాహలం సాంసృతిక కార్యక్రమాలతో బాబా ఊరేగింపు జరిగింది.

# శాశ్వత ముఖ్యమంత్రిగా ప్రజలు జగన్మోహన్‌రెడ్డిని ఎంచుకుంటారు



**కొడవలూరు జూలై 4 ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ప్రజలల్లో పిచ్చి కూతలు పలికి నంత మాత్రనా ప్రజలు వారిని పట్టం కట్టరు, కాబట్టి ప్రజలు జగన్మోహన్‌రెడ్డి శాశ్వతింగా ముఖ్యమంత్రి చేస్తారు అని మాజీ మంత్రి, కోవూరునియోజకవర్గం ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. కొడవలూరు మండలం నార్త్‌రాజుపా లెంలోని మండల వైసీపీ కార్యాలయం నందు మంగళవారం తలమంచిగ్రామ పంచాయితీ చెందిన మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు జొన్న శివకుమార్, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ మన్నెపల్లి శ్రీనివాసులు ,అనుచరులను, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేతులతో వైసీపీపార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర రైతు మాజీ కార్యదర్శి మరియు రాష్ట్ర ఫైనాన్స్‌డైరెక్టర్ నాప వెంకటేశ్వర్లు నాయుడుని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని పార్టీ అయనను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. జొన్న శివ కుమార్ అతని అనుచరులు గ్రామ రాజకీయాల వలన గతంలో పార్టీకి దూరం కావడం జరిగిందని, మా మధ్య ఎటువంటి విభేధాలు లేవన్నారు. దూరమైన నాయకులు ఇటీవల పార్టీలోకి రావటం జరుగుతుందని, దీని కారణంగా పార్టీకి బలం చేకురుతుందని భరోసాని వ్యక్తపరిచారు. ఇటువంటి పార్టీ విభేదాలు ఉంటే కలసి పరిష్కరించుకుందామని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ప్రజలల్లో పిచ్చి కూతలు పలుకుతున్నారు తెలిపారు. కాబట్టి ప్రజలు జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజీత్‌రెడ్డి, మండల కన్వీనరు గంధం వెంకటశేషయ్య, సచివాలయం కన్వీనరు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ స్థానిక నాయకులు కరి ముల్లా, సునీల్, రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్ర



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేదస్సు నుంచి వెలువడిన జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఊహించని విధంగా మేలు జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రస న్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇటీవల ఆయన మేదస్సు నుంచి వెలువడిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికీ ఎమ్మెల్యేలు వెళ్లి ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలు అందాయో తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి మంచి కార్యక్రమం అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో 73 సచివాలయాల పరిధిలో 83,307 గడపలకు వెళ్లడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంటిలో లక్ష రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు లబ్ది పొందడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి మంచి పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నా రు. అదేవిధంగా ప్రస్తుతం అమలు చేస్తున్న జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ఇంటిగ్రేటెడ్ సరిఫికేట్ల కొరకు లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ముంగిటకే తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి న ఈ కార్యక్రమం చారిత్రాత్మకం అన్నారు. అదేవిధంగా లక్షలాది రూపాయల విలువైన స్థలాలను కొనుగోలు చేసి వాటిని అర్హత కలిగిన లబ్దిదారులకు పార్టీలక తీతంగా అంతజేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ప్రజలు కూడా ఈ జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత ప్రసంగించారు. అనంతరం ఈ గ్రామంలో 1571 ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీమరి, గ్రామ సర్పంచ్ శ్రీవాణి, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ ఎన్. సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్‌బాషా, పార్టీనేతలు గాజుల మల్లికార్జున, అల్లం రాజా, ఉపసర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, మోషా, జానా గౌడ్, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, జొన్నవాడ దేవస్థానం ట్రస్టీ సుబ్రజ, హైటెక్ పార్మా అధినేత రమణారెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**వరికుంటపాడు,జులై4,ప్రభాతవార్తః**ఉపాదిహామీపదకంలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఉదయగిరి క్లస్టర్ ఎ.పి.డి గాయత్రీదేవి అన్నారు .మంగళవారం జిల్లా డ్వామా పి.డి ఆదేశాల మేరకు జి కొం డారెడ్డిపల్లి గ్రామంలో సిబ్బందిపై పెద్దఎత్తున ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టా రు.గ్రామస్తులు ఉపాది పనులలో ఫీల్డ్ అసిస్టెంట్,టి.ఎలపై లిఖిత పూర్వకంగ ఫిర్యాదులందజేశారు మేట్లు,కూలీలవద్ద నగదు వసూ లుచేసి సిబ్బందికి ఇచ్చినట్లు గ్రామస్తులు ఎ.పి.డి దృష్టికి తీసుకొచ్చారు.ఎ.పి.డి గాయత్రీదేవి మాట్లాడుతు విచారణ చేపట్టిన నివేదికలను వెలుగు చూసిన నిజాలను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో క్లస్టర్ టి.ఎ చెన్నయ్య,స్తానిక వై.సి.పి నాయకుడు మూలే వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి భవనానికి భూమి పూజ

**తోటపల్లి గూడూరు, జూలై4, ప్రభాతవార్త** మండలంలోని వరిగొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాడు-నేడు పథకంలో భాగంగా నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక పరికరాలతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణాలను నాలుగు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 7 నూతన ఆసుపత్రి భవన నిర్మాణాలకు రూ.3.50కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకరయ్య గౌడ్, మాజీ విజయ డెయిరి చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత, గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, ఇసనాక రమేష్‌రెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, ఆరోగ్యశాఖాధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## తరతరాలకు స్ఫూర్తి మన్నెం వీరుడు అల్లూరి

బుచ్చి జులై 4 ప్రభాతవార్త తెల్లవారిని గడగడలాడించిన తెలుగుతేజం ,మన్నెంవీరుడు అల్లూరు సీతారామరాజు అని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ అన్నారు. పాఠశాలలో జరిగిన అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు తూర్పుగోదావరి జిల్లా మన్యం ప్రాంతంలో తెల్లవారిని గడగడలాడించి గిరిజన తెగలను స్వాతంత్రం వైపు మరిలే విదంగా చేసిన పోరాటయోదుడు అల్లూరు సీతారామరాజు అని కొనియాడారు.

ఆయన ధైర్యం, ఆయన సాహసం నేటి తరాలకు స్ఫూర్తి అని అన్నారు.ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.



## నెల్లూరులో నారా లోకేష్ పాదయాత్ర, బహిరంగసభ దృశ్యాలు





